సంక్షేమాన్ని ఇంటింటా వివరించండి



పెనుకొండలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



రొళ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



రొద్దంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

- ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

పెనుకొండ: ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటా వివరించాలని శ్రీసత్యసాయి జిల్లా వైఎసార్ సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద 1వ సచివాలయం పరిధిలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరనారాయణ సచివాలయం పరిధిలో రూ. 28.62 కోట్లతో వివిధ పథకాల కింద ప్రజలకు అందించిన సంక్షేమ బోర్డును ప్రారంభించారు. అనంతరం వైఎసార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని తెలియజేయడంతోపాటు మళ్లీ ఏపీకి జగనే ఎందుకు కావాలన్న విషయాన్ని వివరించాలన్నారు. వైఎస్సార్ పింఛన్ కానుక, నేతన్న నేస్తం, రైతు భరోసా, విద్యాకానుక, అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, నాడు-నేడు, విదేశీ విద్యాకానుక, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, జగనన్న గోరు ముద్ద, వైఎసార్ వాహన మిత్ర, జగనన్న చేదోడు, జగనన్న తోడు పథకాలను ప్రజలకు అందించామన్నారు. ఇక రాష్ట్రంలో 30 లక్షల మందికి పైగా అక్కచెల్లెమ్మలకు ఇంటి పట్టాలు, వైఎసార్ ఆరోగ్యశ్రీ, ఆసుపత్రులు ఆధునీకరణ, మెడికల్ కళాశాల, ఇతర స్థానిక అభివృద్ధి పనులను ప్రతి గడపకూ వెళ్లి తెలియజేయాలన్నారు. సమావేశంలో నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైఎసార్ సీపీ టౌన్ కన్వీనర్ బోయనరసింహ, కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, తయూబ్, భాస్కర్‌నాయక్, శేషాద్రి, నాయకులు కిరణ్, బోయబాబు, ఫరీద్, యాసిన్, గణేష్, శ్రీరాములు, కిష్ట తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేద్దాం

మడకశిరరూరల్: రానున్న రోజుల్లో మరింతగా ప్రజలకు మేలు జరగాలంటే మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని సర్పంచ్ గీత, ఎంపీపీ కవిత, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి తెలిపారు. ఆమిదాలగొంది -2 ఏఆర్ రొప్పం గ్రామ సచివాలయం వద్ద ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్ష ప్రయోజనాల ద్వారా రూ.16 కోట్లు లబ్ధిని అందించామన్నారు. గురువారం ఏఆర్ రొప్పం సచివాలయంలో వై ఏపీనీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. అనంతరం బస్టాండ్‌లో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అంశంపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మూర్తి, తాలుకా బూత్ మేనేజర్ సత్యనారాయణ, మండల బూత్ మేనేజర్ మంజునాథ్, వివిధ కమిటీల సభ్యులు జమ్మానిపల్లి మూర్తి, బాలకృష్ణారెడ్డి, నాగభూషన్‌రెడ్డి,ఎంపీటీసీ కామరాజు, అధికారులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజలు గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గుడిబండ: మండలంలోని దేవరహట్టిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు, పార్టీ మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడు, జేసీఎస్ కన్వీనర్ శివకుమార్ తదితరులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగభూషణం, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ నాయకులు, ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతి, ఎంపీపీ సవిత, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీరామప్ప తదితరులు మాట్లాడారు. మండల కేంద్రంలోని రెండు సచివాలయాల పరిధిలో రూ.51 కోట్ల మేర ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్, ఎంపీటీసీలు లింగమ్మ, మారుతీరెడ్డి, కోఆప్షన్ మెంబర్ సలీం, మాజీ కన్వీనర్ జయరాం, జేసీఎస్ మండల కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ శంకర్ పాల్గొన్నారు.

గోరంట్ల: గోరంట్ల మేజర్ పంచాయితీ లోని రెండో సచివాలయం పరిధిలో సర్పంచ్ సరోజబాయి ఆధ్వర్యంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు రూ.37.13 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప పేర్కొన్నారు. అనంతరం కొత్త మసీద్ సర్కిల్ సమీపంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. సచివాలయ మండల కన్వీనర్ నరసింహరెడ్డి, ఎంపీటీసీ సోమశేఖర్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, నాగేనాయక్, సుధాకరరెడ్డి, తులసి, లక్ష్మీనరసరెడ్డి పాల్గొన్నారు.

రొద్దం: మండల కేంద్రంలోని సచివాలయం-1, 2 పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ ఆర్‌ఏ రవిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. సచివాలయం-2 వద్ద సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, నాయకులు రాజ్‌గోపాల్ రెడ్డి, అంజినరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: గ్రామాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా జగనన్నే కావాలని మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక గ్రామ సచివాలయం - 2 పరిధిలోని మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ అధ్యక్షతన జరిగిన ఏపీ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగింది. కన్వీనర్ త్రిలోక్‌నాథ్ వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ లబ్ధి బోర్డును జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, ఎంపీపీ ఈరన్న, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వారక్క, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీలు లలితమ్మ, కృష్ణమూర్తి, ఎంపీటీసీ నాగభూషణ, సింగిల్ విండో అధ్యక్షుడు చిక్కన్న, జేసీఎస్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, సచివాలయం కన్వీనర్లు నారాయణ, దేవరాజు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.



అమరాపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్

జగన్ సంక్షేమ పాలన పేదలకు వరం

- మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి

రొళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలన పేదలకు వరంలాంటిదని టీటీడీ పాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సచివాలయం-2 ఆవరణలో వై ఏపీ నీడ్స్ జగన్ (ఏపీ జగన్ సీఎం ఎందుకు కావాలంటే) అనే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజుతో కలిసి ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరయ్యారు. సమావేశానికి ఎంపీడీఓ ఆజాద్ అధ్యక్షత వహించారు. తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాగున్నరేళ్ల పాలనలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా అమలు పరిచిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని గుర్తు చేశారు. ప్రతి కుంటుబానికీ ఏదో ఒక రూపంలో సీఎం జగన్ లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. అనంతరం పార్టీ జెండాను నాయకులతో కలిసి ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, పార్టీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, మడకశిర మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, వైస్ సర్పంచులు రవికుమార్, రాజు, సీఎం ఘట్ట రవి, హొట్టేబెట్ట సచివాలయం కన్వీనర్ ఆంజనేయులు, మడకశిర టౌన్ పార్టీ కన్వీనర్ పుట్టకామప్ప, తహసీల్దార్ హసీనా సుల్తానా, ఈఓఆర్డీ కిష్టప్ప, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలకృష్ణకు చుక్కెదురు

- హిందూపురం ఆస్పత్రిలో సౌకర్యాలు లేవంటూ ఓవరాక్షన్
- అన్ని సౌకర్యాలు ఉన్నాయన్న రోగులు



కాన్పుల వార్డులో బాలింతతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

హిందూపురం టౌన్: రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడమే హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తంతుగా పెట్టుకున్నారు. షెడ్యూల్‌లో లేకపోయినప్పటికీ గురువారం హిందూపురం జిల్లా ప్రభుత్వాస్పత్రి సందర్శనకు వచ్చారు. జిల్లా ప్రభుత్వాస్పత్రిలో సౌకర్యాలు లేవంటూ ఓవరాక్షన్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ నిధులు అందడం లేదని తెలిపారు. ఆస్పత్రిలో వార్డులన్నింటినీ తిరిగారు. కాన్పుల వార్డులోకి వెళ్లిన బాలకృష్ణ చికిత్స పొందుతున్న గౌరాజుపల్లికి చెందిన బాలింత పల్లవి దగ్గరికి వెళ్లి ఆస్పత్రిలో అందుతున్న సేవలపై అడిగారు. ఆస్పత్రిలో సేవలు మంచిగా ఉన్నాయని పల్లవి చెప్పడంతో ఖంగుతిన్నారు. వైద్యులు బాగా చూస్తున్నారని, మందులు ఇస్తున్నారని బాలకృష్ణకు బదులిచ్చింది. అనంతరం ఆస్పత్రిలో సౌకర్యాలపై ఆస్పత్రి సూపరింటెండెంట్ రోహిల్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఎక్సరే మిషన్ పనిచేయడం లేదని బాలకృష్ణ ప్రశ్నించగా.. ఎక్సరే మిషన్ చాలా బాగా పనిచేస్తోందని, కొత్తగా ఎక్సరే క్యాసెట్‌ను సైతం అందించినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. ఆస్పత్రిలో వైద్య సేవలు బాగా అందుతున్నాయని వివరించారు. అక్కడి నుంచి నిష్క్రమించిన బాలకృష్ణ.. నేరుగా హైదరాబాద్‌కు పయనమయ్యారు.

నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనిడిమామిడమ్మ



ఆలయంలో పురోహితులు హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: మండలంలోని జమ్మానిపల్లిలో వెలసిన శ్రీలక్ష్మీనిడిమామిడమ్మ ఆలయంలో నూతన ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా హోమాలు గురువారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. జెడ్పీటీసీ సరోజమ్మ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

25న ప్రతిభా పురస్కారాలు

పావగడ: పావగడ తాలూకా క్షేమాభివృద్ధి, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25 న ప్రతిభా పురస్కారాలు, ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన ఉంటుంది. పట్టణంలోని ఎస్ఎస్‌కే సముదాయ భవనంలో నిర్వహించనున్నట్లు ఆసంస్థ సంఘటనా కార్యదర్శి ఆర్‌పీ సాంబసదాశివరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తాలూకా వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి అర్జీలు అందించిన వారిలో మెడికల్ కోర్సు కు 4 మంది విద్యార్థులు, ఇంజినీరింగ్ విభాగంలో 10, డిప్లొమా కోర్సుకు 1, ప్రథమ పీయూసీ - 3, ద్వితీయ పీయూసీ 1, బీఏ డిగ్రీ 6, బీకాం డిగ్రీ 9, బీఎస్సీ డిగ్రీ 3, స్నాతకోత్తర డిగ్రీ 3 విద్యార్థులు మొత్తం 40 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

పరిగి: స్థానిక పీహెచ్‌సీలో గురువారం మండలంలోని గర్భిణులకు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులకు ఆరోగ్య సూత్రాలు తెలియజేశారు. దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పరిగి వేణుగోపాలరావు సౌజన్యంతో గర్భిణులకు మధ్యాహ్న భోజనాన్ని అందించారు.

బస్సు నడపాలని కోరుతూ డీఎంకు వినతి

మడకశిర: మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ రామసుబ్బయ్యకు గురువారం వినతిపత్రం అందించారు. విద్యార్థులు బేగార్లపల్లి నుంచి కదిరేపల్లి స్కూల్‌కు వెళ్లడానికి సమయానికి బస్సు నడపాలని కోరారు.

డిగ్రీ పరీక్ష ఫీజు కట్టించుకోవాలి

హిందూపురం టౌన్: కళాశాల ఫీజులతో సంబంధం లేకుండా డిగ్రీ విద్యార్థుల పరీక్ష ఫీజు కట్టించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పట్టణంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్కే యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలలకు మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్, సప్లిమెంటరీ పరీక్షలకు ఈనెల 20వ తేది వరకు పరీక్ష ఫీజును కట్టించుకునేందుకు చివరి తేదీగా ప్రకటించిందన్నారు. అయినప్పటికి పలు కళాశాలల్లో

సంక్షిప్త సమాచారం

విద్యా దీవెనకు సంబంధం లేకుండా కళాశాల ఫీజులు చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయన్నారు. కళాశాల ఫీజులతో సంబంధం లేకుండా పరీక్షల ఫీజులను కట్టించుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిహాల్, రమణ, నవీన్, మనోజ్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

మడకశిరరూరల్: మండలంలోని తడకలపల్లి గ్రామంలో జేజేఎం పథకం కింద రూ.68 వేల నిధులతో మంచినీటి పైపులైన్ ఏర్పాటుకు గురువారం పనులను చేపట్టామని కార్యదర్శి వరదరాజులు తెలిపారు. పైపులైన్ ఏర్పాటు చేసి ప్రజలు ఇబ్బందులు పడకుండా సక్రమంగా కొళాయిలకు నీటిని సరఫరా చేయిస్తామన్నారు. కల్లుమర్రి పంచాయతీలోని గ్రామాల్లో ప్రజలు వేసవిలో ఎలాంటి మంచి నీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

రొళ్ల: మండలంలోని ఆర్.వడ్రహట్టిలో దుర్గప్ప అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మధురామచంద్రుడు తెలిపారు. తనిఖీల్లో 20 (90ఎంఎల్) కర్ణాటక మద్యం ప్యాకెట్లు విక్రయిస్తుండగా, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

19న ఉచిత గుండె వైద్య శిబిరం

లేపాక్షి: మండల కేంద్రంలోని ఆర్‌జేహెచ్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 19వ తేదీన ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ముబారక్ ట్రస్ట్, మణిశరణ్ మెమోరియల్ ట్రస్ట్, ఉమర్ ఆప్టికల్స్, వైఎస్సార్ మెడికల్ హిందూపురం వారి ఆధ్వర్యంలో జీఆర్‌బీఎస్, ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు చేస్తారని నిర్వాహకులు తెలిపారు. అలాగే పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం కూడా నిర్వహిస్తామన్నారు.

శ్రీభాగ్ ఒడంబడిక అమలు చేయాలి

పరిగి: శ్రీభాగ్ ఒడంబడికను అమలు చేయాలని గ్రేటర్ రాయలసీమ కమ్యూనిష్టు పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు గురువారం తహసీల్దారు సౌజన్యలక్ష్మీకి వినతిపత్రాన్ని అందించారు. పరిగిలో ఉన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీని 1998లో అప్పటి టీడీపీ ప్రభుత్వం అతి తక్కువ ధరకు అమ్మేసి, ఈప్రాంత ప్రజల పొట్టకొట్టిందన్నారు. కర్నూలులోని పేపర్ మిల్లు, గుంతకల్లులోని ఫిల్లింగ్ బిల్ మిల్లు, తాడిపత్రిలోని కాటన్ మిల్లు, పెనుకొండలోని ఆల్విన్ మిల్లు మూత పడటంతో అనేక కుటుంబాలు అప్పట్లో వీధిన పడ్డాయన్నారు. నాయకులు కృష్ణవేణి, గంగప్ప, నరసింహప్ప, తిప్పయ్య పాల్గొన్నారు.

కన్నడ భాషాభివృద్ధికి కృషి

పావగడ: కన్నడ భాషాభివృద్ధికి పాటు పడుతున్న ఏకైక సంస్థ కన్నడ సాహిత్య పరిషత్ అని దొడ్డహళ్లిలోని మొరార్జిదేశాయి వసతి పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ తెలిపారు. గురువారం కన్నడ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో మరిదాసనహళ్లిలో నిర్వహించిన కన్నడ జాగృతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కసాప కార్యదర్శి ఐఏ నారాయణప్ప, కసాప హోబళి అధ్యక్షుడు హోమా నాగరాజు మాట్లాడుతూ కన్నడ భాషాభివృద్ధి కి ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. కసాప డైరెక్టర్లు చన్నమల్లికార్జున, కృష్ణ కుమార్, హెచ్ఎం రాజగోపాల, అధ్యాపకులు రమేశ్, ప్రశాంత్, హెచ్ఎం ఉమాదేవి పాల్గొన్నారు.

వైకేపీ ఇన్‌చార్జ్ ఏసీగా నాగరాజు నియామకం

రొళ్ల: మడకశిర నియోజకవర్గం వైకేపీ ఇన్‌చార్జ్ ఏరియా కోఆర్డినేటర్‌గా రొళ్ల వైకేపీ ఏపీఎం నాగరాజును ఉన్నతాధికారులు నియమించారు. ఈమేరకు గురువారం నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. కొంత కాలంగా ఏరియా కోఆర్డినేటర్ లేకపోవడంతో పాలనాపరమైన ఇబ్బందులు ఉండేవి. దీంతో ఉద్యోగ రీత్యా నాగరాజు సీనియర్ కావడంతో డీఆర్‌డీఏ పీడీ నరసయ్య రొళ్ల వైకేపీ ఏపీఎంను మడకశిర వైకేపీ ఇన్‌చార్జ్ ఏరియా కోఆర్డినేటర్‌గా నియమించారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఐదు మండలాల్లో పొదుపు సంఘాలను మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం రొళ్లలో చేపట్టిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తిప్పేస్వామిని ఇన్‌చార్జ్ ఏరియా కోఆర్డినేటర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



బహుమతులు అందిస్తున్న సీడీపీఓ రెడ్డిరమణమ్మ

లేపాక్షి: మండలంలోని శిరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందూపురం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. బాలల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాల నియంత్రణపై సీడీపీఓ రెడ్డిరమణమ్మ వివరించారు. పౌష్టికాహారం లోపం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు 8, 9 తరగతి పిల్లలకు మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

లేపాక్షి: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమర యోధుల గాథలు-ప్రముఖుల ప్రసంగాలు ఏర్పాటు చేశారు. గ్రంథాలయ ఉద్యమాల్లో పోరాడిన డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణ సేవలను గ్రంథాలయాధికారి జయసింహరాజు వివరించారు. అనంతరం స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొన్న సమయోధుల పుస్తకాలను విద్యార్థులతో చదివించారు.

రొద్దం: స్థానిక గ్రంథాయలంలో గురువారం జాతీయ గ్రంథాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులు డాక్టర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య హరిసర్వోత్తరమరావు చిత్ర పటాలకు నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిగి: పరిగి, సేవామందిరం గ్రంథాలయంలో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో గ్రంథాలయాధికారులు విజయకుమారి, లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరాపురం: స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు చదవడం ద్వారా కలిగే లాభాలను వివరించారు. గ్రంథాలయ ఉద్యమాల్లో పాలు పంచుకున్న ఎస్ఆర్ రంగనాథ్, నాగభూషణం, వెంకటేశ్వర్లు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లలకు వివిధ పుస్తకాలను పరిచయం చేయించారు.

మడకశిర: పట్టణంలో గ్రంథాలయ వారోత్సవాలను మూడో రోజైన గురువారం కూడా ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులకు పాఠకులు నివాళులర్పించారు. డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య చిత్ర పటాలకు పాఠకులు పూల మాలలు వేసి, నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆర్బీకేల ద్వారా రాగుల కొనుగోలు



మైదుగోళం ఆర్బీకేలో రాగులు కొనుగోలు చేస్తున్న అధికారులు

లేపాక్షి: మండల వ్యాప్తంగా ఉన్న రైతు భరోసా కేంద్రాల ద్వారా కొండూరు వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో రాగులను కొనుగోలు చేయడం జరుగుతుందని సొసైటీ సీఈఓ కృష్ణారెడ్డి తెలిపారు. రాగులు విక్రయించే రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో మొదట రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. క్వింటా రాగులు రూ.3,846 ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే గురువారం ఉదయం మండలంలోని మైదుగోళం రైతు భరోసా కేంద్రంలో 43 క్వింటాళ్ల రాగులు కొనుగోలు చేసినటేకల పేర్కొన్నారు. రాగులు పండించే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న మణిరత్నం

అమరాపురం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘాలు పని చేస్తున్నాయని ఆ శాఖ సబ్‌డివిజనల్ అధికారి మణిరత్నం అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు చిక్కన్న ఆధ్వర్యంలో సహకార వారోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మణిరత్నం మాట్లాడుతూ సహకార సంఘాలను బలోపేతం చేయాలన్నారు. వ్యవసాయానికి మరియు మోటార్ పంపులను తీసుకోవడానికి రుణాలు ఇస్తున్నామన్నారు. సహకార సంఘాల ద్వారా అనేక రకమైన సేవలను అందిస్తున్నామని అధ్యక్షుడు చిక్కన్న తెలిపారు. అనంతరం జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సీఈఓ గురుమూర్తి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు రొద్దం విద్యార్థి



విద్యార్థితో ప్రిన్సిపాల్, పీఈటీ, ఉపాధ్యాయులు

రొద్దం: స్థానిక ఎంజేపీ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న ఆదర్శ్ అనే విద్యార్థి జిల్లా స్థాయి కబడ్డీ అండర్-17 విభాగంలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్, పీఈటీ రామకృష్ణ గురువారం తెలిపారు. ఈసందర్భంగా వారు విద్యార్థిని అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.

పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కేశవరావు

పెనుకొండ: పాత్రికేయుల సేవల వెలకట్టలేనివని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కలాశాల ప్రిన్సిపాల్ కేశవరావు పేర్కొన్నారు. కళాశాలలో గురువారం జాతీయ పత్రికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా వున్న పత్రికా వ్యవస్థ అనేక విధాలుగా సమాజానికి సేవ చేస్తోందన్నారు. పత్రికాస్వేచ్ఛ, జర్నలిస్టుల బాధ్యత ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన విధివిధానాలను వివరించారు. జర్నలిజం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్దూ దినోత్సవం



బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ మురళీమోహన్

హిందూపురం టౌన్: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్ అధ్యక్షతన ఉర్దూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ మహమ్మద్ ఇక్బాల్ జయంతిని పురస్కరించుకుని ఉర్దూ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఉర్దూ భాషాభివృద్ధికి ఎనలేని సేవలందిచారన్నారు. అనంతరం ఉర్దూ భాషపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉర్దూ అధ్యాపకులు అల్తాఫ్ హుసేన్, ఆయేషా పాల్గొన్నారు.

పారదర్శకంగా కుల గణనసర్వే చేయాలి



సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు సర్వేపై అవగాహన కల్పించిస్తున్న దృశ్యం

అగళి: మండలంలోని ఈ నెల నుంచి డిసెంబర్ 10 వరకు కులగణన ఇంటింటా సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కులగణన సర్వే, ఆడుదాం ఆంధ్ర, వీక్షిత భారత తదితర అంశాలపై గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల నుంచి డిసెంబర్ 10 వరకు కులగణన కార్యక్రమం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్ రావు, ఈఓఆర్డీ పద్మ పాల్గొన్నారు.

'వడ్డెర కులస్తులు టీడీపీకి వెన్నుపోటుదారులా?'

పెనుకొండ: వడ్డెర కులస్తులు టీడీపీకి వెన్నుపోటుదారులా? అని పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బీకే. పార్థసారథిని సీపీఐ డివిజన్ నాయకులు శ్రీరాములు ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వడ్డెర్లు టీడీపీకి వెన్నుపోటుదారులని బుధవారం పుట్టపర్తి టీడీపీ బీసీ సదస్సులో వడ్డెర్లను కించపరిచేలా మాజీ ఎమ్మెల్యే బీకే. పార్థసారథి మాట్లాడడం దారుణమన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎన్నో నీతిమాలిన రాజకీయాలు చేశారని, అవన్నీ మరచి వడ్డెర్లను కించపరిచేలా సదస్సులో మాట్లాడడం సరికాదన్నారు. ఎవరో ఒకరు చేసిన తప్పును కులానికంతా ఆపాదించడం బీకే అహంకారానికి నిదర్శనమన్నారు. సొంత కులంలోనే బీకేని చీదరించుకుంటున్నారని ఆ విషయం ఆయనకు తెలియంది కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే తన తీరును మార్చుకోకుంటే వడ్డెర్లు తగిన గుణపాఠం నేర్పుతారని శ్రీరాములు హెచ్చరించారు.

నేడు ఉచిత ఆరోగ్య శిబిరం

పావగడ: పట్టణం లోని గురుభవన్‌లో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం శుక్రవారం నిర్వహించనున్నట్లు హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశికిరణ్ ఓ ప్రకటనలో తెలిపాడు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగే ఈ శిబిరంలో బెంగళూరు కు చెందిన సప్తగిరి ఆస్పత్రి ప్రముఖ వైద్యులు రోగులకు వైద్య సేవలందిస్తారన్నారు.

వసతిగృహం ఏర్పాటు చేయాలి

గుడిబండ: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్ ఆధ్వర్యంలో ఆర్ఐకు గురువారం వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.